చిన్నకథ

ఋణ విముక్తి

శ్రీ మధిర భానుమూర్తి

ఆ కబురు విసగానే సుశీల కొయ్యబారి పోయింది తను విన్నమాట నిజమా? లేక ఎవరేనా కిట్టనివాళ్ళు చేసిన పనయి ఉంటుందా? అని ఆలోచించసాగింది కొంచెం సేపట్లో తేరుకుని, ఎంత ఆలోచించినా తన అన్నయ్యకు కిట్టనివాళ్ళు ఎవరూ ఉన్నట్టు తోచలేదు. అతడు ఈ యుగంలో అజాత శత్రువు అల్లాంటి వానిని గురించి ఇంత ఘోరమైన వార్త ఎవరు తనకు అందజేస్తారు?—అందులో ఏమాత్రం నిజం లేకపోతే!. చేతనయినంతలో నలుగురికీ సాయపడ్డాడేగాని కలలోనైనా ఎవరికీ అపకారం తలపెట్టిన పాపాన పోలేదు అటువంటి అన్నయ్యను గురించి ఎవరూ కిట్టనివాళ్ళుంటూవుంటే ఏమీ కీడుమాటలు వ్రాయరు పుకార్లు ఏమీ పుట్టించరు. అందుచేత బహుశా ఇది నిజమే అయివుంటుంది. తన అన్నయ్యను గురించిన వార్త అవటం వల్లనే తను ఇన్ని విధాల ఆలోచిస్తోందిగాని మరొకరిని గురించిన వార్త అయినట్లయితే పోస్టాఫీసునుంచి వచ్చిన టెలిగ్రాంను నమ్మకుండా ఉండునా? అయిన చదివాక తిరిగి చదివించింది - ఏదేనా తప్పు చదివారేమోనని!. తను అయిన తగ్గరినుంచి తీసుకుని నాలుగైదుసార్లు చూసింది.

ఎందరు చూసినా, ఎన్నిసార్లు చూసినా అందులోని విషయం అదేనని స్పష్టంగా తెలియక తప్పలేదు అంతా అయోమయంగా వినిపించింది తనకు ఇంతలో ఇంత పని పడుగుతుందని ఎవరనుకున్నారు? మూడు రోజులాడు ఇక్కడికి వచ్చి తన ఇంట్లో ఒక రోజుండి తనకు ఇల్లు కట్టుకునేందుకు స్థలం కావాలంటే దానికి కావలసిన కట్టుదిట్టాలన్నీ చేసి అది కొనిపెట్టి, రిజిస్ట్రరీ అయినాక రెండు రోజుల క్రితమే ఇక్కడనుంచి వెళ్లాడాయె! ఆ వెళ్ళేటప్పుడు తనతో "అమ్మాయ్!... ఖర్చుకేం భయపడకు నేను ఎలాగో ఏలా చేసుకుని వచ్చి ఇల్లు కట్టించి పెడతాను వచ్చే సంవత్సరాదిలోగా ఆ ఇంట్లో నిమ్మల్ని ప్రవేశపెట్టే పూచీ నాది!" అని చెప్పి వెళ్లాడు ఇంకా ఎప్పుడో అన్నయ్య వస్తాడు. డబ్బు ఒక్కటే ఆయన ఇస్తే మిగతా వ్యవహారాలన్నీ వాడే చూసుకుని, వనివాళ్ళమీద జాగ్రత్తగా అజమాయిషీ చేస్తూ తనకు దాసయోగ్యమైన ఇల్లు కట్టించి పెడతాడని తను ఎదురు చూస్తుంటే తనకు రోదగ్గ కబురా ఇది! తన భవిష్యత్తు తా వాడిమీద ఆధారపడి వుందని, తన జీవితం ఇప్పుడింత ప్రశాంతంగా, సౌఖ్యవంతంగా జరుగుతూ ఉండడానికి కారకుడు వాడే కనుక ఎంతో ఆశతోను, విశ్వాసంతోను ఉన్న సమయంలో వాడు తనకు దూరమయి పోతే తనకు కావలసినవన్నీ సమకూర్చే బాధ్యత తనమీద వేసుకుని జీవితాన్ని తన ఉన్న కాని అన్నయ్య తనకు తీరని లోటు ఏదో తగిలినట్టే

...న ఏమీ చేతకాని వారని కాదు. అన్నయ్య ఉన్న తరాలం ఆయనకు ...ంధమైన బాధ్యతలేమీ అవసరం ...న్నీ అన్నయ్య చూసే ...విషయమే మీ పట్టించుకో ...నే ఆయన కాలం గడుపుతుండేవారు ...న్నీ అన్నయ్య చూసేవారు గనక ఆయనకు ...వని చెయ్యవలసిన అవసరం లేకపోయింది అంతమాత్రం చేత ఆయన కేమీ చేతకాదనుకుంటే ఎలాగ? ఎందరు మిత్రుల వ్యవహారాలు ఆయన నరిచూసి పెట్టేవారు? ఆయన తమ్ముళ్ళకు కావలసినవన్నీ ఎప్పుడూ ఆయనే చూసేవారుగా!....

ఎటొచ్చీ స్వవిషయం వచ్చేసరికి తన అన్నగారు అన్నీ చూస్తున్నారు గదా అని ఆయన ఏమీ కలివించుకునే వాయకాదు ఇక మీదట అన్నీ సవ్యంగా ఆయనే చూసుకు పోయినప్పటికీ తన మనస్సుకు మాత్రం అన్నయ్య లేనిలోటు ఎప్పుడూ కనిపించక మానదు

తనకు నమ్మటానికి ఇష్టం ఉన్నా లేక పోయినా కాని అదిమాత్రం నిజమే! ఏదో ఆశ కొద్దీ తనకు మాత్రం అనిపిస్తోంది—అది అబద్ధం కాకూడదా! తన అన్నగారు తనకి ధక్కా కూడదా? అని తనకు ఆశ అలా ఉండిగదా అని అలాగ జరుగుతుందా? అలా జరగటానికి తనేమైనా మానవాతీతమైన శక్తులు గలదా? కాక చనిపోయిన వారిని బ్రతికించే శక్తి ఏదయినా తన దగ్గర ఉందా? ఏమీలేదు భారమంతా భగవంతునిమీద వేసి బ్రతికే సామాన్యులకు ఆయన సంకల్పాలను శంకించే సాహసంగాని, ఆయన నిర్ణయాలను మీరే అధికారంగాని ఉండదు గదా! ఏమయితేనేం? రెండు రోజుల ముందు తనతో ఉన్న అన్నయ్య ఇవాళ తన నుండి శాశ్వతంగా దూరమయి పోయాడు ఇప్పుడు తను చెయ్యదగ్గదేమిటి? తనకు ఇక తన ప్రపంచంలో దిక్కెవరు? తనను ఆదరించి అభిమానంతో చూసేందుకు ఎవరున్నారు? తన కష్టసుఖాలన్నీ మనసు విప్పి ఇక ఎవరితో చెప్పుకుంటుంది? ఎవరు తన గోడంతా ఓపికగా విని తనకు కావలసిన వన్నీ సమకూరుస్తారు? ఇక తనకు ఆత్మీయులెవరున్నారు? .తనాటి నుంచి తనకు విరాధారవు బ్రతుకు బ్రతకవలసిందేనా?

ఈ ఆలోచనలతో ఆమె గుండె బరువెక్కిపోయింది. ఒక్కసారి పెళ్ళి కడసారిగా అన్నయ్య కనేదార్నయినా చూడాలని బయలుదేరింది సుశీల తన భర్తతో సహకొడుకును వెంటబెట్టుకుని

ప్రయాణ మయితే చేస్తోందేగాని శ్రీవారు పొడుగునా ఒకటే విచారం, ఒకటే ఆలోచన విచారించినకొద్దీ దుఃఖం పెరుగుతోంది ఆలోచించిన కొద్దీ మరీ అగమ్యగోచరంగా తయారవుతోంది చిన్నప్పటినుంచి ఇప్పటి వరకూ తనకోసం అన్నయ్య పడిన పాట్లు తలచుకుంటే వాడి ఋణం తను ఎన్నటికేనా తీర్చుకోగలదా? అన్న సందేహం బయలుదేరింది బ్రతికి ఉన్నంతకాలం వాడివల్ల తనకి అనేక సహాయాలు పొందింది గాని ఆపగిలంగా తయినా వాడి శేషమైన సహాయమూ తను చెయ్యలేదు వాడే అనేక కష్టనష్టాల కోర్చి తనకు బాలాసార్థు అవసరం గడిపాడు. ఎంత తోబుట్టువైనా మరొకరయితే అంత సహాయం చెయ్యడు తనను మానుకుని కూడా చెల్లెలుకోసం కావత్రయ పడేవాడు అన్నయ్య. అల్లాంటి వాళ్ల లోకంలో బాలా అరుదు.

అంతవరకు ఎంత అన్యోన్యంగా ఉన్నా డబ్బు విషయం వచ్చేసరికి ఇట్టే విడిపోతారు బేధాభిప్రాయాలు ఏర్పడుతాయి అంతా కలహాలు, మనస్పర్థలు ఇవన్నీ తప్పనిసరిగా వచ్చేవే వీటన్నింటలో తోబుట్టువుల ఆస్తులను కాజేయటానికి చూసిన వాళ్ళని కూడా తను ఎందరినో చూసింది .కాని తన అన్నయ్య అలాంటివాడుకాదు. వాడికి తనే సర్వస్వం వాడు తింటే, గుడ్డ కూడా మానుకుని, తనకోసం ఎన్నో అగచాట్లువడి తనకు శుభ్రమైన సంబంధం చూసి, పెళ్ళిచేసి ఇప్పటి వరకూ కావలసినవన్నీ తనే అమర్చిపెడుతూ కంటికి రెప్పలాగ చూస్తున్నాడు .వాడే గనక లేకపోతే తను ఇవాళ ఎలా ఉండేదో? ఈ నాడు ఇంత ప్రశాంతంగా తన జీవితం గడుస్తోందంటే వాడే దానికి కారణం అటువంటి అన్నయ్యను తను ఎలాగ మర్చి పోగలదు వాడు లేదంటే తనకు ఎలాగ? ఎంత దిగమింగుకున్నా ఆగకుండా పొరలు పొరలుగా దుఃఖం పొంగివస్తోంది

ఆద్యశ్యం తనకు ఇప్పటికీ కళ్ళకు కట్టినట్టుగా విస్తుంది జబ్బుచేసి మంచంపట్టి ఉన్న నెల రోజులూ ఇంటిల్లపాదీ నాన్నను కనిపెట్టుకునే ఉన్నారు రాత్రింబవళ్ళు ఎవరో ఒకరు ఆయన వ్రక్కన కూచుని ఉండేవారు శక్తికి మించిన వైద్యం కూడా చేయించారు అమ్మ. అన్నయ్య కన్నీరు మున్నీరుగా ఏడుస్తుండే వాడు. అమ్మ అడదిగనక పైకి బావురుమనేది. అన్నయ్య-అప్పటికి ఇంకా పెద్ద వయస్సేమీ లేక పోయినా—మగవాడు కనుక అంత బాధను లోపలే అణుచుకుని పైకి గంభీరంగా ధైర్యంగాఉన్నట్టు కనిపించటానికి ప్రయత్నం చేసేవాడు అయినా కాని కళ్ళవెంట వచ్చే నీళ్ళను ఆపటం వాడివల్ల అయేదికాదు తను అప్పటికి వదేళ్ళ పిల్ల కొంచెం కొంచెంగా తనకి అప్పుడు అర్థమయినా పూర్తిగా అర్థమయేదిగాదు. అందుచేత తను అక్కడా ఇక్కడా తిరిగి కాలక్షేపం చెయ్యగలిగేది కాని తనకు కూడా ఏదో పైకి చెప్పలేని బాధలోపల ఉండేది ఇవన్నీ అప్పుడు అంతగా అర్థమయేవికావు. ఇప్పుడు మళ్ళా ఆలోచించుకుంటే బాగా అర్థమవుతున్నాయి సరే ఏమయితేనేం? ఏవరెంతగా కళ్ళలో వత్తులు వేసుకుని కాపలా కాసి నాగాని నాన్న దక్కలేదు దాంతో తను పరిస్థితి తారుమారయింది.

అంతవరకూ నాన్న సంపాదిస్తూ ఉండడం చేత ఏదో గుట్టుగా కాలక్షేప మయిపోయేది ఇక కాలక్షేపం చెయ్యటం ఎలాగో అమ్మకు అన్నయ్యకు తోచవలలేదు తమ బ్రతుకులన్నీ ఒక్క నాన్న అర్జన మీద ఆధారపడి ఉన్నాయి. అలాంటప్పుడు ఆ ఒక్క ఆధారమూ అదృశ్యమయితే ఇంత తమ బ్రతుకులు నిరాధారమయి కుప్పలుగా కూలి పోవలసిందే కాని మరోమార్గంలేదు ఇప్పుడు సరిగ్గా అవనే జరిగింది అందుచేత ఇక మీదట రోజులెలా వెడతాయా అని అహోరాత్రులు ఆలోచించారు, అమ్మ అన్నయ్య

తమకు ఉన్నదల్లా ఎకరన్నరపొలం, దాని మీద వచ్చే ఆదాయం కూడా అంతంగానే ఉంది అదేనా రైతుల దయా ధర్మ భిక్షంగా ఉంటుంది ఏదో ప్రయాసపడి వసూలు చేస్తే అందులో కొంత ఎన్నుల క్రింద పోతే చేతికొచ్చేది ఎక్కువగా ఉండదు పోనీ ఆ మిగిలిన బస్తాలు ధాన్యంగా ఇంటికి తేరేసేసుకుంటే కొంతభాగం పరకూ ప్రతి సంవత్సరం తిండికి వెతుక్కోనక్కర లేదు అనుకుందామంటే తగని దూరాన పొలంఉంది అక్కడ నుంచి ఇంటికి చేరవేసేందుకయే ఖర్చు పెడితే నునాయాసంగా మరో రెండు మూడు బస్తాలు వస్తాయి అందుకని అక్కడివి అక్కడే అమ్మేసి వచ్చినంత సొమ్మే ఇంటికి తెచ్చుకునేవారు నాన్న సంపాదనకు తోడు ఇది కూడా ఉండడం తోటి ఏదో ఇంత దన్నీళ్ళకు చేడి నిక్కుతోడు అన్నట్టయి జాగ్రత్తగా కాలక్షేపం చేసుకుంటుంటే రోజులు బాగానే గడుస్తున్నాయి ఇప్పుడు నాన్న లేక పోవటంతో ఇక మిగిలిన దల్లా ఆ ఎకరన్నర మీద వచ్చే స్వల్పాదాయమున్నూ ఈ ఆదాయంపల్ల తమ కుటుంబ పోషణ సంపత్సరం పాటు జరుగుతుందన్న మాట కిల్ల దీనికి ఎప్పో ఇంత లొమ్ము ఉంటేనే గాని రోజు గడివిదు ఎంత ఖర్చుగా రోజులు గడుపుకునే వాళ్ళకేగా ఇవి ఇలా ఉండగా అన్నయ్య ఆ సంవత్సరమే ఇంటర్మీడియేటు ప్యాసయి విశ్వవిద్యాలయంలో చేరాడు చేరి ఇంకా రెండు నెలలేనా కాలేదు కాలేజీలో చేర్పించి చదివించటం తమ శక్తికి మించినదని అవటం వల్ల అన్నయ్యను కాలేజీలో చేర్పించలేనని నాన్న అనుకుంటూండగా ఆ ఉళ్ళోనే కాలేజీ వెడాడు దాంతో కొంచెం ఇష్టమైనా ఉళ్ళోనే చదువు గనక చెప్పించటానికి ఇష్టపడ్డాడు పైగా అన్నయ్యను మంచి మార్కులు వచ్చేవి

అందుచేత తేలిగ్గా స్కాలరు షిప్పులూ గెలుచుకునేవాడు కాళ్ళతో...''అంది అమ్మ- పైకి వచ్చిందే దాంతో నాన్నకు మరింత ఉత్సాహం కలిగింది, ఊళ్ళో ఉన్నంతవరకు చదువు చెప్పించి తీరాలనుకున్నాడు అన్నయ్యకు వారుకూడా కష్టపడి చదువుకుని ఇంటర్మీడియేటు బాగా ప్యాసయాడు, కాబట్టే వాడికి తిరిగి విశ్వవిద్యాలయంలో స్కాలరుషిప్పు వచ్చింది అన్నయ్యను విశ్వవిద్యాలయంలో చేర్పించి వచ్చిన రోజున నాన్న అన్నమాటలు తనకు ఇప్పటికీ జ్ఞాపకమే "అంతా భగవంతుడిని దయ మనచేతుల్లో ఏమీ లేదు. ఏజన్మికి మనస్థితికి మనం కుర్రాడికి చదువు చెప్పించగలమా? వాడి అదృష్టం బాగుండడం వల్లనే ఈ ఊళ్ళోనే కాలేజీ రావటం, వాడికి స్కాలరుషిప్పు దొరకడం ఇవన్నీ జరిగాయి ఏదో ఆ భగవంతుడే వల్లగాచూస్తే ఇక రెండేళ్ళు కళ్ళుమూసుకుంటే వాడూ విద్యే అవుతాడు, ఇక వాడిని గురించి విచారం ఉండదు ఏదో వాడి పొట్ట వాడు పోసుకోక పోలేడు . ఇక ఎటొచ్చీ పిల్లమాట గడా దానికి వయస్సు వచ్చేసరికి పీడచదువయి పోతుంది ఏతలో కాకట్టుపెట్టి కాస్త మంచి సంబంధం చూసి పెళ్ళిచేస్తే దాన్ని గురించి కూడా ఏ బాధా ఉండదు ఏదో ఉన్నవాళ్ల ఇద్దరయినందుకు వాళ్ళ ఇద్దరి జీవితాలు స్థిరపడితే ఇక మన మాటంటూవా?—మనం ఏ కలల్లోగంతో క్రాగినా మనా యా సంగా రోజులు వెడతాయి " అని అమ్మతో అని ఎంతో తృప్తిగా గాలి పీల్చాడు ఆయన అనుకున్న పని ఆయన చేతులమీదుగా చేసుకునే అదృష్టం ఆయనకు లేదు అన్నయ్య విశ్వవిద్యాలయంలో చేరి రెండునెలలేనా కాకముందే నాన్న మంచంపట్టడం, పోవటంకూడా అయిపోయాయి అటువంటప్పుడు ఇక తమకు ముందుగు లేమిటో తెలియక పోవటంలో ఆశ్చర్యం లేదు ఎవరి అర్జనమీద అయితే సంసారం యావత్తూ ఆధారపడి ఉందో ఆయనే లేకపోతే ఇక ఆ సంసారంగతి ఏమిటి? ఇదే అమ్మకూ, అనయ్యకూ బెంగ.

నిజానికి అన్నయ్య వయస్సుకు అప్పటికి ఇన్ని బాధ్యతలు వాడిమీద పడవలసిన మాట కాదు కాని వాడికి ఇవన్నీ తప్పని పరి అయాయి. వాడి ఈడు పిల్లలంతా ఎంతో స్వేచ్ఛగా, ఏ బాధ్యతలూ లేకుండా కాలక్షేపం వస్తుండగా వాడికి ఇంతటి బాధ్యతవచ్చి మీద పడింది. తనేందుకు ఇంత పుచ్చకాయంగా ఉన్నప్పుడయితే ఇంతకాదు ఇంతకు రెట్టింపు సంసారాన్నయినా ఈడవచ్చు — ఎంత చిన్న కుర్రాడేనాసరే! కాని, ఈ పరిస్థితి అలాంటిదికాదే! ఏపూట కాపూట అన్నీ వెతుక్కుంటేనే కాని విస్తట్లోకి అన్నం వచ్చే మార్గం లేదు ప్రతిక్షణం ఒక విపరీతమయిన సమస్య అయి వికృత రూపంతో విరుచుట్టి హాసం చేస్తోంది అలాంటప్పుడు ఎంతో అనుభవం ఉన్న పెద్ద వాళ్ళే తికమకలు ఎడక తప్పదు ఇంక అన్నయ్య అనగా ఎంత? వాడు తనకంటె పెద్ద అవవచ్చునుగాని ఇన్ని కష్టాల నెదుర్కోగల వయస్సు రాలేదుగా! కాని ఇటికి మగ దక్షిత వాడే అవటం మూలాన వాడికి ఇది తప్పలేదు కొందరి అదృష్టం అంతే! ఇంకా బాల్యమైనా పూర్తిగా వెళ్ళకముందే తగని బాధ్యతలు నెత్తిన ఎడితాయి మరికొందరు బొడ్డున మాణిక్యం పెట్టుకు పుడతారు వాళ్ళకు గంపెడేసి సంసారాలు బయలుదేరినా కాని ఏమీ ఎట్టించుకోనక్కర లేకుండానే రోజు గడుస్తుంది

ఇంత బాధ్యత తనమీద ఎడేసరికి అన్నయ్య తట్టుకోలేక పోయాడు రాత్రింబవళ్ళు ఆలోచించాడు గత్యంతరం ఏమిటని? ఆఖరుకు తను చదువు మానివేయాలనే నిశ్చయానికి వచ్చాడు ఆ మాట అమ్మతో అనే సరికి అమ్మ ఎంతగానో నొచ్చుకుంది—కన్నకొడుకు... ఒక్కడా కొడుకికి—ఈ కోళ్ళ ఉన్న చదువు చెప్పించకపోవటమేమిటి? అని అనుకుంటూ అన్నయ్య ముఖంలోకి తదేక దాన్యంతో చూసింది అమ్మ—'నిన్నటిపరకూ ఏమీ ఎరగనివాడు ఇవాళ ఇంత ఆలోచనలు, దూరదృష్టి ఎలా అలవరచుకున్నాడా' అని బాధ్యత వచ్చేసరికి అన్నీ అలాగ వస్తాయి కాబోలు! తన మట్టుకు తనకు ఆ విషయంలో అన్నయ్యఅంటే తగని అభిమానం పుట్టుకొచ్చింది వాడు తన కోసం, తన సౌఖ్యంకోసం చదువుకూడా మానివేస్తున్నాడని విన్నప్పుడు తనకు సంతోషం, విచారం కూడా వచ్చాయి తనకోసం వాడు చదువు మానవలసి వస్తున్నదంటే తనకు ఎంతో విచారం కలిగింది. ఆపని చెయ్యవద్దని వాడికి చెప్పాలనిపించింది కాని అప్పుడు ఏ మాటా తను వాడితో చెప్పలేకపోయింది తన మనస్సంతా కృతజ్ఞతతో నింగిపోయింది వాడి ఎడల తన చెల్లెలు సుఖపడాలనే ఆకాంక్షతో తను చదువు మానుకుని తన జీవితంలో ఇంకా పైకి వెళ్ళగల అవకాశాలను తనకు తానే చేజేతులా పోగొట్టుకునే వారెవరుంటారు? అదీ అన్నయ్యలో ప్రత్యేకత

అన్నయ్య ఈ మాట అనగానే అమ్మ ఏదో అంటోయింది కాని ఏమీ పైకి అనలేక పోయింది, అన్నయ్య చదువు మానుకున్నాడంటే అమ్మకు బాధగానే ఉంది అంతలో అంతగా తన కూతురుకు పెళ్ళి చెయ్యటానికని, దన కూతురు జీవితం ఒక విధంగా బాగా సాగిపోయే దుకు ఎర్పాటు చెయ్యాలనే ఈ పని చేస్తున్నాడన్నప్పుడు కొంచెం తృప్తికూడా కలుగకపోలేదు అన్నయ్య పరిస్థితులను ఎంతో బలభంగా అవగాహన చేసుకున్నదీ వాటినుంచి తాను బయట పడటానికి ఉపాయం ఎంత సరిగా యోచించగలిగినదీ ఆలోచిస్తే అమ్మకు కూడా ఆశ్చర్యం వేసింది అలాంటి కొడుకు ఉండి ఉండిగా ఇక తనకు ఏ విధమైనలోటు ఉండదని అమ్మ ఆ క్షణంలో విశ్వసించింది

'అయితే ఇకముందు ఏం చెయ్యదలిచావు? చదువు మానేసి " అని అడిగింది అమ్మ

"ఎక్కడో ఒక వొకరీ మానుకుంటాను... దాంతో ఇకమనకు ఏబాధా ఉండదు" అన్నాడు అన్నయ్య అమ్మ ముఖంలోకి అనుమతికోసం చూస్తూ

అమ్మ ఏమీ ప్రత్యుత్తర మివ్వలేదు ప్రస్తుతానికి చెయ్యదగ్గది అదేనని అన్నట్టుగా తల వంగించింది

ఆనాడే ఉద్యోగాన్వేషణ ప్రారంభించాడు. అన్నయ్య ఎక్కిన గుమ్మం ఎక్కుతూ, కలుసుకున్న వారిని కలుసుకోకుండా నెలరోజులపాటు తిరిగాడు ఆ నెలరోజులూ రెండు పూటలా భోజనానికి మినహాయిస్తే మిగిలా కాలంలో ఇంటికే వచ్చేవాడు కాదు ఒక్కొక్క రోజు భోజనానికి కూడా వచ్చేవాడు కాదు ఒక్కొక్క రోజు రాత్రి వాడు వచ్చినదే తనకు తెలిసేది కాదు అంతకు ప్రొద్దు పోయాక వచ్చేవాడు ప్రతి రోజూ తను, అమ్మ వాడు ఇంటికి వచ్చే వేళకు శుభవర్తమానం వినాలని ఎదురు చూస్తుండేవారు కాని ఆ భాగ్యానికి తాము నోచుకోనిదే ఎలా వినగలుగుతారు? ఒక్కొక్కనాడు ఎవరితో కొంచెం ఆశాజనకంగా మాట్లాడితే సంతోషంగా ఇంటికి జేరి తమ కష్టాలు గట్టెక్కే రోజులు వచ్చాయని అనే వాడు కాని మర్నాడు ఆ ఉద్యోగం విపారను గల మరొకరికి ఇచ్చారని విని ప్రపంచంలో జరుగుతున్న అన్యాయాలను, ఆ అన్యాయాలకు కారకులయిన మనుష్యులను కసిగాతిట్టి, చివరకి "ఇంతకీ మన అదృష్టం అలా ఉన్నప్పుడు ఒకరి వనుకోవటందేనికి?" అనేవాడు వాడు అలా అన్నప్పుడు వాడి వైరాగ్య దృక్పథంచూసి "కొంపతీసి వీడు ఏ సన్యాసుల్లోనో కలవడుగదా!" అని దాటుదాటున అనుకుని కుమిలి ఏడ్చేది అమ్మ తనకు మాత్రం ఏమిటో తెలియదుగాని ధైర్యంగానే ఉండేది అలా కలిసేవాడయితే నాన్నపోయిన నాటుగాయిదు రోజులే ఆ పని చేసివుండును దానికి ఇంత కాలమెందుకు? వాడు అంత అధైర్యంగా ఉండడు ఎటువంటి పరిస్థితినైనా ఎంతో ధైర్యంతో నిబ్బరంగా ఎదుర్కోగలడు అంతేగాని అటువంటి పనులేమీ చెయ్యడు. ఈ మాటలు ఇంత నమ్మకంగా కాకపోయినా అప్పటికి తనకు వచ్చిన భావన అమ్మకు తను చెప్పేది అమ్మ మాత్రం తన మాటలకు అంత విలువ ఇచ్చినట్టు తోచదు

ఎలాగయితేనేం, కడు కష్టంగా ఆ కష్టాలు గట్టెక్కే రోజు వచ్చింది. వాడికి ఏరైపరూపాయలమీద ఒక చిన్న ఉద్యోగం దొరికింది. ఆనాడు ఇంట్లో ఉన్నంతోషం, ఉత్సాహం తట్టుకుంటే ఇప్పటికీ ఆశ్చర్యం వేస్తుంది తరువాత అంతకంటె గొప్పవిషయాలను సాధించాడు అన్నయ్య అంతకంటె ఎన్నో రెట్లు సుఖవార్తలు విన్నాడు, చేతిలోకి ఒక్కసారిగా పుష్కలంగా డబ్బువచ్చిన వందల్నాటి కూడా ఎన్నో ఉన్నాయి .. అయినప్పటికీ ఆ క్షణంలో కలిగినంత ఆనందం మరెప్పుడూ కలగలేదు. ఆ ఇంట్లో ఎవరికీ ఆకలిదాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుక్కెడుగంజి అయినా పొయనంతంతొడుగా కనిపిస్తుంది తరువునిండిన తర్వాత వంట భక్ష్య పరమాన్నాలతో భోజనమయినా కాని అంతరుచించదు. పైగా వంకలుపెట్టడం కూడా ప్రారంభమవుతుంది . అలాగే నిజంగా తాము అష్టకష్టాలు పడుతున్న కాలంలో రావటంవల్ల జీవం ఏరైపరూపాయలే అయినా మేడువర్వతం మీదకూచున్నంత తృప్తి కలిగింది అది మరువురాని రోజు. అదే తమకు పెద్ద పండగ. ఇంత ఆనందం ఒక్కసారి కలిగేసరికి నాన్న పోయిన విచారం కూడా కొంతసేపు మాయమయింది.

ఆ చిన్న ఉద్యోగంలో చేరిన అన్నయ్య క్రమేపీ పెద్ద జీతగాడయాడు వాడి మంచితనంవల్ల యజమాని మెప్పు పొందగలిగాడు ఆయన ఆదరాభిమానాల మూలంగా నాలుగేళ్ళు తిరక్కముందే వందరూపాయల జీతంలోకి వచ్చారు ఇప్పుడు తిరిగి తమ సంసారం ఒడుదుడుకులు లేకుండా సాగిపోతోంది

చెప్పే వంద రూపాయలతోను కుటుంబ ఖర్చులు పోను మిగిలిన సొమ్ముఅంతా తమకోసం వినియోగించేవాడు. వాడు ఎప్పుడూ నిరాడంబరంగానే ఉండేవాడు తనే అర్జిస్తున్నప్పటికీ తన తిండి, బట్ట అంతే ఏమీ శ్రద్ధ ఉండేదికాదు వాడికి ఎంతసేపు అమ్మకు చెల్లికి కావలసినవన్నీ చూడటంతోనే సరిపోతోంది ఎంతగా అమ్మ చెప్పినాకాని స్వంతానికి ఏమీ చూసుకునేవాడు కాదు.

తనకు వయస్సు వస్తున్నకొద్దీ తనను గురించిన ఆలోచనే వాడికి ఎక్కువగా ఉండేది కాలం అంతా తనకు పెళ్ళి సంబంధాలు చూడడంతో సరిపోయేది ఒక్కొక్క సంబంధాన్ని గురించే బోలెడంత వాకబు చేసేవాడు అనేక విధాలుగా ఆ చూకీ తీసేవాడు ఏమాత్రం లోపమున్నా ఆ సంబంధాన్ని త్రోసి పారేసేవాడు బాగా ఎత్తులో ఉన్న సంబంధాలు కూడా చూసేవాడు అమ్మ అనేది—తగని ఎత్తులకు పోవద్దని, తమ స్థితిగతులనుబట్టి ఏదో ఒక సంబంధమైతే చెయ్యవచ్చునని, అంతగాగొంతెత్తి కోర్కెలు పెట్టుకోవటం మంచికాదని ఆ మాట లేమీ వినేవాడుకాడు కొంచెం కష్టమైనా సుఖమైన సంబంధమే కావాలని అచ్చితంగా చెప్పేవాడు. తల కాకట్టుపెట్టి అయినా పిల్లనుబడేటటువంటి సంబంధం తెచ్చి తీరవలసినదే వాడు, చివరకు అన్నంత పని చేశాడు.

తనయన తండ్రి ఎకరం పొలం కట్నానికి ఒప్పుకోలేదు. ఎకరన్నర పొలం ఇస్తేనే సంబంధం కాయమన్నాడు. ఎకరం పొలం కట్నంగా ఇచ్చి మిగిలిన అర ఎకరం అమ్మి దానితో పెళ్ళిచెయ్యాలనుకున్నాడు అన్నయ్య కాని అన్ని విధాలా అనువైన సంబంధం అర ఎకరం పొలంలోనం చేయి జారిపోతున్నదంటే సహించలేకపోయాడు ఆ అరఎకరం కూడా కట్నంగా ఇచ్చేసి ఎలాగో ఒకలాగుపోతే పోనీలే అని పెళ్ళి అయిందనిపిస్తే చెల్లెలు సుఖపడుతుంది గదా అనే అభిప్రాయంతో తన సంబంధం కాయ తన తనుకు తప్పాడు అప్పుచేసి పెళ్ళి చెయ్యటం అమ్మకు ఇష్టంగా లేదు ఉన్న బాంతోనే సర్దుకుని చెయ్యాలిగాని ఋణంచేస్తే తీర్చటం కష్టం అని అమ్మ అభిప్రాయం. ఇప్పుడిప్పుడే కాస్త స్థితిగతులు తన్న సంసారం మళ్ళా ఒడుదుడుకులలో పడుతుందని అమ్మ బాధపడింది. నెమ్మదిమీద ఋణాలు తీర్చటం కష్టంకాదని అన్నయ్య అనుకున్నాడు మొత్తానికి అన్నయ్య మాటేనెగ్గింది. వాడు అనుకున్న సంబంధం చెయ్యగలిగినందుకు వాడు సంతోషించాడు.

తమ్ము ఎలా తెల్సాడో, ఎక్కడ తెల్సాడో గాని పెళ్ళిమాత్రం హైదరాబాదులో జరిగింది అంతకంటే 'సెలవు'దినియుకున్నాడు. అప్పటినుంచి ఇప్పటివరకూ తనకు, తన భర్తకు కూడా బట్టలు కొనుక్కోవలసిన అవసరం లేకపోయింది ఎప్పటికప్పుడు వాడే కొనిపెడుతున్నాడు అప్పుడు చేసిన ఋణం తీర్చేందుకు మూడు నాలుగు సంవత్సరాలు పట్టింది ఆ నాలుగేళ్ళు అమ్మ. అన్నయ్య నానా యాతనలు పడ్డారు ఋణాలు పూర్తిగా తీరిన తరువాత ఒక సంవత్సరంపాటు డబ్బు కూడ పెట్టుకుని అప్పుడు అమ్మ ఒత్తిడివల్ల పెళ్ళిచేసుకున్నాడు

నిరుడే ఒక ఆడపిల్ల కలిగింది. వాడికి అప్పటినుంచీ ఒకటి రెండుసార్లు పడిన ఆనేది "ఇదిగో ఇది సుశీల కోడలు" అంటూ అప్పుడు తను అంతగా పట్టించుకోలేదు ఇప్పుడు ఆ మాట నిజం చెయ్యాలని పించింది

ఇలాగ సుశీల ఆలోచిస్తుండగా ఆ ఊరు దేరుకున్నారు ఇండి వాళ్ళ గుమ్మంముందు ఆగేవరకూ అమెకు ఆ విషయం తెలియనే లేదు ఇండి ఆగటంతోటే అందరూ దిగారు. ఇంటికేసి చూసేసరికి ఏదో పెరిగి కనిపించింది పెద్ద ఏడుపు వచ్చింది 'అన్నయ్యా!" అంటూ బాయుమంది లోపలనున్న వదినను, మేనకోడలిని చూసేసరికి ఇంకా ఎక్కువయింది ఏడుపు క్షణంలో ఇల్లంతా శోకమయమయింది. ఒకరి నొకరు ఊరుకోబెట్టాలని వృథాప్రయత్నాలు చేస్తున్నారు. "తిక్కలేవివాళ్ళు మయామవు"టూ ఏడ్చింది వదిన, "ఇంతలో ఎంతవని జరిగిందో చూశావా? " అంటూ కౌగలించుకుంది అమ్మ. "ఏం చేస్తాం? మన చేతుల్లో ఏమీలేదు" అంటూ కన్నీళ్ళు తుడుచుకున్నాడు సుశీల భర్త. "ఇంకనాతో మాట్లాడవా అన్నయ్యా! .నేనురా! నీ సుశీ " అంటూ శవమీద పడి వెక్కివెక్కలు వేస్తోంది సుశీల పోయేముందు కూడా నీ మా టే అన్నాడే! వాడికి నువ్వంటే ఎంత అభిమానమే! "అంది అమ్మ నిజమే! సుశీలకోసం ఎంతో త్యాగం చేశాడు ఆయన జీవితం తీర్చుకోవటం కూడా కష్టం చెయ్యగలిగినప్పుడు ఒక్కటే! ....ఆ పిల్లని తన కోడలు చేసుకోవాలి. అలా చేస్తే ఆయన ఋణం కొంతలేనా తీరుతుందేమో! అనుకున్నాడు సుశీల భర్త. అందరూ బయలుదేరి మూడుగంటకల్లా సంతకందాడు అతిసుందరమైన పెందరుపురం, పెద్దాయన్ని పొంగిపొర్లుతున్న ఈ సొమ్ము కూడను చేయబడదు.

మూడవరోజు సంతకం.

పూనా సమీపంలో గల ఖడక్‌వాస్లాలోని నేషనల్ డిఫెన్స్ ఎకాడమీని ఈ నెల 5 వ తేదీని పర్యా రాజు సందర్శించినప్పటి చిత్రం

కాల్గేట్ క్లోరోఫిల్* చిగుళ్లను గట్టిపరుస్తుందని వైద్యపరీక్షలో రుజువైంది!

సజీవత్వ క్లోరోఫిల్ మాత్రమే ఉపకరిస్తుంది!

కొత్త కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పౌడర్ చూస్తూవుండగానే క్లోరోఫిల్‌ను విడుస్తుంది కనుక దానివల్ల పూర్తి ప్రయోజనాలు పొందవచ్చు, సజీవత్వ క్లోరోఫిల్ మాత్రమే వెంటనే దుర్గంధాన్ని నివారించి దంత కళాన్ని తగిలించే గుణములను తొలగించి చిగుళ్లను గట్టిపరుస్తుంది

చివర్తంలో మీకు లభ్యం కాని క్లోరోఫిల్‌లో—కాల్గేట్ ...—మీ పిల్లలకు రక్షణ చేకూర్చండి

లో జనించగల దుర్వాసన నిర్మూలనం

ప్రత్యేకమైన పద్ధతిప